10వతరగతి తెలుగు 2011మార్చి మొడల్‌పేపరు-2,విటి.వి.ఆచార్యులు,9394827025

-----------------------------------------

**ఈక్రింది పద్యములలొ *ఒకదానికి* ప్రతిపదార్థము వ్రాయుము?---------------------------4మా**

1) ఆకాశంబున నుండి శంభుని శిరంబందుండి శీతాద్రి,సు
శ్లోకంబైన హిమాద్రినుండి భువి, భూలోకంబుననుండి య
స్తోకాంభోధి,పయోధినుండి పవనాధోలోకమున్ చేరె గం
గాకూలంకష, పెక్కు భంగులు వివేకభ్రష్ట సంపాతముల్

2) ఇది కల్పాంతమొ యిమ్మహొగ్రసలిలం బేకార్ణవాకారమై
పొదలంజాచెనొ ఇంతతోన జగముల్ పోజేసెనో ధాత యె
య్యదిదిక్కెక్కడసొత్తు మెవ్విధమునం బ్రాణములు రక్షించుకో
లొదవున్ దైవమ యంచు గోపనివహం బుద్వేగమొందెన్మదిన్

**ఈ క్రింది పద్యములలో *ఒకదానిక* భావము వ్రాయుము?----------------------------------2మా**

3) నలుగురు నాలుగువేద
మ్ముల మంత్రము లొప్ప బ్రహ్మముఖములు వోలెన్
వెలయంగ సంస్తుతించుచు
నలఘుల మాకభయమభయమని రయ్యనలున్

4) గౌళినాల్కమీది కంటకమ్ములలోన
చిక్కుకున్నయట్టి చిన్నపురుగు
అంధకారమందుఆటాడు దీపంబు
మరునిముసము నందు మడియ గలదు.

**ఈ క్రింది పద్య నందర్భములలో *ఒక దానికి* సమాధానము వ్రాయుము?--------------------------2మా**

5) వాళ్ళకువలలువేయడంచేతకాదు

6) పాలుతాగాల్సినబాల్యం పాలకవర్గ వేటలో చేజారిపోయింది

**ఈ క్రింది గద్య నందర్భములలో *ఒక దానిక* సమాధానము వ్రాయువు?-------------------------2మా**

7) భాగ్యాయత్తమత;పరం నఖలుతద్వాచ్యం

8 ఏమనిషిప్రేమకు ద్వేషానికి అతీతుడుకాదు.

**ఈ క్రింది పద్యములలో *ఒక దానిని* పూరింపుము?--------------------------------------------2మా**

9) తలమేబ్రహ్మకునైన------------------శీతశైలమున్

10) కొడుకుల బ్రహ్మవిత్తముల-------------దలంపకక్కటా

**ఈ క్రింది పద్య ప్రశ్న లలో *రెండింటిక* సమాధానము వ్రాయుము? ---------------------------4×2=8మా**

11) రుద్రమదేవిపరాక్రమము

12) మాతృవేదన సారాంశము

13 కవిచీకట్లను ఏ ఏవస్తువులతో పోల్చాడు

**ఈ క్రింది గద్య ప్రశ్న లలో *రెండింటికి* సమాధానము వ్రాయుము?-------------------------------4×2=8మా**

14) లక్ష్మీ బాయిశారదానికేతనంలో చేరినవిధము

15) గతశతాబ్దమునాటి శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానము?

16) రచయిత ఎందుకు పశ్చాత్తాప పడ్డాడు?

**ఈ క్రింది ప్రక్రియాపరిచయములలో *ఒక దానికి* సమాధానము వ్రాయుము?**

17) గల్పిక 18) జీవితచరిత్ర

**10వతరగతి,తెలుగు మోడల్ పేపరు-2,మార్చి -2011,వి.టి.వి.ఆచార్యులు,9394827025**

**మొదటి భాగము**

**ఈక్రింది ప్రశ్నలలో ఒక దానికి సమాధానము వ్రాయుము?----------------------------------5మా**

1) ఇంగ్లాండుప్రయాణానికిపార్వతీశం ఏవిధంగాసామాన్లు సర్దుకున్నాడు.

2) పార్వతీశం నవల ఆధారంగా అతనికుటుంబపరిస్థితులు

**ఈక్రింది పాత్రలలో ఒక దాని స్వభావమును వ్రాయుము ?--------------------------------3మా**

3) మొగలితుర్రులోని మంగలి

4) పార్వతీశం

**ఈక్రింది వాటి లో ఒక సన్నివేశం ద్వారా మీరు తెలుసుకున్న దేమిటో 6 వాక్యాలకుమించడా వ్రాయండి?-------------------------------------------------------------------------3మా**

5) చెన్నపటం రైలుస్టేషన్‌లోని బండివాళ్ళ ప్రవర్తనుబట్టి మీరు ఏమి తెలుసుకున్నారు

6) పారిస్‌లో ఆడవాళ్ళపెట్టెలో ఎక్కిన పార్వతీశం ప్రవర్తనను బట్టి మీరు ఏమి తెలుసుకున్నారు

**రెండవ భాగము**

**ఈక్రింది సన్నివేశములలో ఒకదానిలో నీవు ప్రత్యక్ష భాగస్వామివైతే ఏమి చేస్తావు?------------------3మా**

7) చెన్నపట్నం సత్రంలో భోజనం చేసిన పార్వతీశం స్థానంలో మీరుంటే ఏమి చేస్తారు?

8) కుంభకోణం పెద్దమనిషి స్థానంలో మీరుంటే ఏమి చేస్తారు?

**ఈక్రింది సంఘటనలో ఒకదానికి 6వాక్యాలకు మించ కుండా పూరింపుము------------------------3మా**

**9)** ఉదయం తొమ్మిది గంటలయ్యేసరికి బేసిన్ బ్రిడ్జి అనే సేషను వచ్చింది. -------------------
----------------------------------------దయచేసి నాటిక్కెట్టు ఇప్పించండి అన్నాడు.

10) పార్వతీశం లఘుశంకకు వెళ్ళవలసివచ్చింది------------------------
--------------------------------ఆగదిలోనికి వెళ్ళవచ్చుననిచెప్పి, ఒకగది చూపించాడు.

**ఈక్రింది వాటిలో ఒకఅంశముపైన15 వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయండి---------------5మా**

11) ఎయిడ్స్ వ్యాప్తి--నివారణ

12) విద్యారులు- క్రమశిక్షణ

13) నీకునచ్చిన కవి

**ఈక్రింది వాటిలో ఒకఅంశముపైన లేఖ వ్రాయండి?-------------------------------------------5మా**

14) నీపరిక్ష ఫీజులకు డబ్బు పంపమని మీతండ్రికి లేఖ వ్రాయుము?

15) మీపాఠశాలలోజరిగిన గురుపూజోత్సవమునుగూర్చి మిత్రునకు లేఖ వ్రాయుము?

16) మీ గ్రామములోని ఒకసమస్యను గూర్చి పత్రికా సంపాదకునికి లేఖ వ్రాయుము?

**ఈక్రింది జాతీయములలో మూడింటిని సొంతవాక్యాలలో వ్రాయుము-----------------------------3మా**

17 ప్రాధేయపడు 18) పగటికలలు

19) గగనకుసుమం 20) తలదన్ను

20) భగీరథప్రయత్నం

10వతంగతి-తెలుగు బిట్ పేపరు-2- 2011,వి.టి.వి.ఆచార్యులు,9394827025

## మొదటిభాగము

**ఈక్రింది గద్య భాగమును చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి ---------------- 4మా**

జనపదం అంటే పల్లెటూరు.జనపదాలలో ఉండేవారు జానపదులు.జానపదులుపాడేపాటలను,గేయాలను జానపదగేయాలు అంటారు.వీటిని ఆంగ్లములో ఫోక్ సాంగ్స్ అంటారు.జానపదసాహిత్యం సమిష్టిసంపద.శిష్టసాహిత్యంలాకాక జానపదసాహిత్యం పలువురుచేతులలోపెరిగింది. ఇదిదానిమొదటి లకణం. గేయరచనాకాలంస్పష్టంగా ఉండకపోవడం మరోలక్షణం. నదీ నదాలు,వాగులువంకలు మనకుఉపయోగపడక,సముద్రం పాలయినట్లే,గేయస్రవంతికూడచాలాభాగం మనకుఅందలేదు.

**ప్రశ్నలు**

1. జానపదులంటే ఎవరు?
2. వీటిని ఆంగ్ల భాషలో ఏమంటారు?
3. జానపదసాహిత్యం ఎలాపెరిగింది ?
4. గేయసాహిత్యమొదటి లక్షణమేది?

**ఈక్రింది పద్యమును చదివి దానిక్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయండ ---------------4మా**

ధనముకూడబట్టి,ధర్మంబుసేయక
తానుదినకలెస్సదాచుగాక
తేనెటీగ గూర్చి తెరువరి కీయదా
విశ్వదాభిరామ వినురవేమ.

5. తేనెటీగ గూర్చి ఏమిచేస్తుంది?
6. తినక కూడబెట్టువారినేమందురు?
7. కూడబెట్టిన ధనం ఎలాసద్విని యోగం అవుతుంది?
8. ఈపద్యమునకు మకుటంఏమి?

## రెండవ భాగము

**క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోనికి మార్చుము------------------------------2మా**

9. ఇందయుండిన అగ్నిభయంబు సంశయ యుతంబు.
10. ఇప్పుడ ఎటయేని బోయె.

**క్రింది వాక్యాలలో క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యాలను వ్రాయండి?-----------2మా**

11. ప్రవరుడుహిమాలయాలకు వెళ్ళాడు.
12. నేను వచ్చేసంవత్సరం కాలేజీలో చేరను.

**క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోనికి మార్చుము.------------------------------2మా**

13 'నేనుజీవితంలో ఎవరినిమోసంచయ్యలేదు.'అని అంబేద్కర్ అన్నాడు

**ఈక్రింది వాక్యములోగీత గీసిన మాటను ప్రధానంచేస్తూ వాక్యాన్ని తిరిగివ్రాయండి-------------1మా**

14. <u>నామల్లెలు</u> ఎంతోమందియువతులుధరిస్తారు

**ఈక్రింది కర్మణివాక్యాన్ని కర్తరివాక్యంగామార్చుము-----------------------------1మా**

15. రిప్‌వాన్‌వింకిల్ లిఫ్ట్‌పైతీసుకునిపోబడ్డాడు.

**ఈ క్రింది సామాన్యవాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చుము.---------------------------------1మా**

16 అతనిలోచురుకుదనముఉంది. జిజ్ఞాసఉంది.

**ఈ క్రింది సామాన్యవాక్యాలను సంయుక్తవాక్యంగామార్చుము .** --------------------------------1మా

17. రవి బాగాచదివాడు. పరిక్షతప్పాడు

**ఈక్రిందివానిలో రెండు జాతీయాలను వివరించండి------------------------------------------2మా**

18. పుంఖానుపుంఖములు 19 .వీధిపాలు జేయు 20. కళ్ళల్లోవత్తులు

10వతరగతి,తెలుగు ,పేపరు-1 ,మోడల్ బిట్‌పేపరు 2011 మోడల్‌పేపరు--2,వి.టి.వి.ఆచార్యులు,9394827025

ఈక్రింది పద్యపాఠ్యాంశ రచయితలలో ఒకరిని గూర్చి వ్రాయుము 1మా

1.గీతాంజలి 2. జడివాన

ఈక్రింది గద్యపాఠ్యాంశ రచయితలలో ఒకరిని గూర్చి వ్రాయుము 1మా

3.వదరుబోతు 4. ఊతపదాలు-వ్యర్థపదాలు

ఈక్రింది పద్య పాఠ్యాంశములలో ఒకదానికి నేపథ్యం వ్రాయుము 1మా

5 ప్రవరునిస్వగతం 6.స్ట్రీట్ చిల్డ్రన్

ఈక్రింది గద్య పాఠ్యాంశములలో ఒకదానికి నేపథ్యం వ్రాయుము 1 మా

7. రిప్‌వాన్ వింకిల్ 8.నావిషయము

ఈక్రింది పాత్రలలోఒక దాని స్వభావము 1మా

9. ప్రవరుడు 10.అంబేద్కర్

ఈక్రింది వానిలో ఒకదానికి పర్యాయపదాలు వ్రాయుము 1మా

11.గంగ 12.ఆకాశము

ఈక్రిందివానిలో ఒకదానికి వ్యుత్పత్తి వ్రాయుము 1మా

13.కేదారము 14.హవ్యవాహనుడు

ఈక్రిందివానిలో ఒకదానికి అర్థము వ్రాయుము 1మా

15. కీలించు 16. దోపిడి

ఈక్రిందివానిలో ఒకదానికి నానార్థము వ్రాయుము 1మా

17. ధర 18 రాజు

ఈక్రిందివానిలో ఒక విగ్రహవాక్యమును సమానంగా మార్చుము 1మా

19. మనస్సు,వాక్కు ,కాయము 20. పాలకొరకైన కవర్లు

ఈక్రిందివానిలో ఒక సమాసమునకు ఉదాహరణ వ్రాయుము 1మా

21. ద్విగు , 22.ద్వంద్వసమాసం

ఈక్రిందివానిలో ఒకదానికి సంధి విడదీసి వ్రాయుము 1మా

23.ప్రయాసపడు 24.స్వరూపౌచిత్యము

ఈక్రిందివానిలో ఒకదానికి సంధికార్యము వ్రాయుము 1మా

25. అతడట్లు 26.శాఖోపశాఖలు

ఈక్రిందివానిలో ఒకదానికి వికృతిపదం వ్రాయుము 1మా

27. ప్రాంతము 28.బ్రహ్మ

ఈక్రిందివానిలో ఒకదానికి ప్రకృతి వ్రాయుము 1మా

29.గీము 30.అగ్గి

ఈక్రింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి గణవిభజన చేయుము

31.దళచూత్కార పరంపరల్ పయిపయిన్ మధ్యాహ్నమున్ దెల్పెడిన్

ఈక్రిందివానిలో ఒక పద్యానికి లక్షణం వ్రాయుము 2మా

32. తేటగీతి 33. శార్దూలం

ఈక్రింది పద్యపాదాలలో అలంకారాన్ని గుర్తింపుము 1మా

34.దైవకృతమునకిల అపాధ్యముగలదె?

ఈక్రిందివానిలో ఒక అలంకారానికి లక్షణం వ్రాయుము 1మా

35. రూపక 36. ఉపమ